## చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి



2 లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 12 జులై, 2025 | పేజీలు : 08


# అధ్వానంగా మెదక్-వెల్దుర్తి రోడ్డు

### తాత్కాలిక మరమ్మత్తులైనా చేపట్టండి..ప్రయాణికుల మొర



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా కేంద్రం నుంచి వెల్దుర్తి మండలానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు మీద ప్రయాణం...నరకంతో సమానం. రోడ్డుపై వెళ్లాలంటే వాహనదారులు, ప్రయాణికులు జంకుతున్నారు. రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులైనా చేపట్టి, ప్రయాణికులకు ఊరట కల్పించాలని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. అడుగడుగున పెద్ద గుంతలతో అధ్వానంగా మారిన మెదక్ వెల్దుర్తి రోడ్డుపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం, మెదక్ పట్టణ శివారు పిల్లికోటల్ నుంచి తిమ్మక్కపల్లి తాండ, తిమ్మక్కపల్లి, బాలానగర్, శెట్టిపల్లి కాలన్, రామయపల్లి, బండపోసన్ పల్లి, కొత్తపల్లి,ఉప్పులింగాపూర్,వెల్దుర్థి మండల కేంద్రం వరకు దాదాపు 28 కిలోమీటర్ల మేర అధ్యతం గుంతలమయంగా ఉన్న రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెదక్ మండలంలోని పిల్లికోటల్, తిమ్మక్కపల్లి తాండ, తిమ్మక్కపల్లి, బాలనగర్ గ్రామాల వరకు 5 కిలోమీటర్ల వరకు రోడ్డు పగిలిపోయి గుంతలు ఏర్పడ్డాయి.మిగితా వెల్దుర్థి మండలం పరిధిలోని శెట్టిపల్లి కాలన్, రామయపల్లి, బండపోసన్ పల్లి, కొత్తపల్లి,ఉప్పులింగాపూర్,వెల్దుర్థి గ్రామాల వరకు 23 కిలోమీటర్ల మేర రోడ్డు చెడిపోయి గుంతలతో దర్శనం ఇస్తుంది. మెదక్ నుంచి వెల్దుర్థి వరకు పెద్ద పెద్ద గుంతలు ఉండటం,కంకర తేలి ఉండటంతో వాహనాలు చెడిపోతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.ఈ రోడ్డుపై ప్రతి రోజు వందలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారిపై ఒకటి, రెండు సార్లు వెళితే నడుమనొప్పులు వస్తున్నాయని,ఆరోగ్యం క్షీణిస్తోందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.మండల కేంద్రం, ఆయా గ్రామాల నుంచి స్థానిక ప్రజలు, రైతులు, తరువాయి 2లో

### గుంతల రోడ్డుతో అనేక అవస్థలు



మధు, ప్రైవేటు డ్రైవర్, బండపొసన్ పల్లి గ్రామం

అడుగడుగునా గుంతలు ఉన్న రోడ్డు వెంట ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. రోడ్డు వేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మా బాధలు ఎవరికీ పట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి రోడ్డు వేయాలి.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి

### అంతర్రాష్ట్ర రాకపోకలకు అంతరాయం
### వాజేడు గుమ్మడిదొడ్డి రహదారి పై వరద నీరు
### అప్రమత్తమైన అధికారులు



**ప్రజాపక్షం/వాజేడు:**మహారాష్ట్ర చతిస్గడ్ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల వల్ల గోదావరి లో వరద నీరు అత్యధికంగా చేరడంతో పూసూర్ బ్రిడ్జి వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా పెరుగుతూ ఉగ్రరూపం దాల్చింది. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద సాయంత్రం సమయానికి గోదావరి నీటిమట్టం 15 మీటర్లకు చేరుకుంది. దీనితో తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం... టేపాంతమైన గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపైకి గోదావరి వరద నీరు చేరడంతో అంతరాష్ట్ర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రహదారిపై నుండి మూడు అడుగుల ఎత్తులో వరద ప్రవహిస్తూ ఉండడంతో అటువైపుగా వెళ్లేందుకు ఎవరూ సాహసించడం లేదు. కొంతమంది మాత్రం సాహసించి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పోలీసు అధికారులు అటువైపుగా ఎవరూ వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. సమ్మ సారలమ్మ బ్యారేజ్ నుండి 59 గేట్లు ఎత్తివేయడం అదేవిధంగా కడెం ప్రాజెక్ట్ 5, శ్రీరామ్‌సాగర్, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో వరద ఉధృతి మరింతగా పెరిగింది. గోదారమ్మ ఉగ్రరూతలు ఊగుతూ పరవళ్ళు తొక్కుతుంది. గోదావరి గంట గంటకు మరింతగా పెరుగుతున్న నేపథ్యంలో ఎవరూ గోదావరిలోకి చేపల వేటకు వెళ్లొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వాజేడు పరిధిలోని బొమ్మనపల్లి, ఎడ్జెర్లపల్లి గ్రామాల మధ్య ఉన్న వంతెనను గోదావరి వరద ముంచెత్తడంతో అటువైపు రాకపోకలు నిలిచిపోయాయి.

# పొంగిపొర్లుతున్న ప్రాణహిత

### కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఉధృతంగా గోదావరి
### తీరం వద్ద 11.970 మీటర్ల ఎత్తులో వరద ప్రవాహం





**ప్రజాపక్షం/కాళేశ్వరం:**గత వారం రోజులుగా మహారాష్ట్ర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద శుక్రవారం గోదావరి మహోగ్ర రూపం దాల్చి పరవళ్ళు తొక్కుతోంది.ఎగువన మహారాష్ట్ర ప్రాంతాల్లో గత వారం రోజులుగా దంచి కొడుతున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లి మహారాష్ట్ర ప్రాంతాల నుండి ప్రవహిస్తున్న ప్రాణహిత నదికి వరద ఉధృతి పోటెత్తి కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద గోదావరిలో చేరి పరవళ్ళు తొక్కుతుండటంతో సముద్రాన్ని తలపించేలా గోదావరి ఉధృత రూపం దాల్చి జల తాండవం చేస్తూ ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం పుష్కర ఘాట్ వద్ద గంట గంటకు భారీ స్థాయిలో వరద ఉధృతి పెరుగుతుండటంతో గోదావరి ఉధృతి శుక్రవారం సాయంత్రం వరకు మొదటి ప్రమాద హెచ్చరిక చేరువలో నీటిమట్టం 11.790 మీటర్ల ఎత్తుకు చేరుకొని పుష్కర ఘాట్ స్నాన ఘట్టాలను ముంచెత్తి ప్రవాహం కొనసాగుతుంది.అంతర్ రాష్ట్ర వంతెన వద్ద గోదావరి వరద ప్రవాహం ఉధృతం దాల్చి నురుగులు పెడుతూ 8.68 లక్షల క్యూసెక్కుల వరద నీరు మేడిగడ్డ బ్యారేజి వైపు దిగువకు పరుగులు పెడుతోంది.

# చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

అపరిశుభ్రతపై కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం

**ప్రజాపక్షం/కాటారం:** విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం మండలంలోని దామరకుంట సాంఘీక సంక్షేమ బాలికల గురుకు పాఠశాల,గంగారం మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ వంటగది,పరిసరాలు,డైనింగ్ హాల్ అపరిశుభ్రంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార తయారీ ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉంటే మళీల తనిఖీకి వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిరంతరం వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్, ల్యాబ్, స్టోర్ రూం, డార్మెటరీలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కొన్ని చోట్ల భవన పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో తరగతి గదులు సరిపోవడం లేదని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా పాఠశాల వెనుకాల నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్ని మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఈ కి తక్షణమే ఫోన్ చేసి ఆదేశించారు.అనంతరం గంగారంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.పాఠశాల వెనుకాల గల హాస్టల్ భవనాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్,తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/రేగొండ :** ఈనెల 13 తేదీన జరిగే జిల్లా మహా సభ ను విజవంతం చేయాలని రేగొండ మండల కార్యదర్శి పెంట రవి పిలుపునించారు. ఈ నెల 13 వ తేది నా రేగొండ మండల కేంద్రం లోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే సిపిఐ భూపాలపల్లి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పెంట రవి మాట్లాడుతూ, పేద ప్రజల ప్రక్షాళన నిరంతరం పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అలాంటి కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను రేగొండ మండల కేంద్రంలో నిర్వహించడం సంతోషదాయకమని, భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ జిల్లా మహాసభలో చర్చించబడతయని జిల్లా మహాసభలను ప్రజలు పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, జిల్లా నాయకులు శాంతి కుమార్,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి చంద్రమౌళి, అన్నారపు రాజేందర్, చక్రపు ఆగయ్య, గుర్రాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలియ్య చిత్రపటానికి నివాళి



**ప్రజాపక్షం/వరంగల్ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యక్తిగత సహాయకులు చెంగల రవీందర్ తండ్రి చెంగల మొగిలియ్య గౌడ్ ఇటీవల మరణించాడు. శుక్రవారం వారి స్వగృహం నందు మొగిలియ్య గౌడ్ చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యాన్ని కోల్పోవద్దని భరోసా కల్పించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో నెక్కొండతో తన కున్న అనుభవాలను పంచుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## జనాభా నియంత్రణకు సమష్టిగా కృషి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనాభా నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. జులై 11 ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వయించారు. ర్యాలీని డిఎంఎచ్ఓ మల్లికార్జున్‌రావుతో కలిసి అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్ ప్రారంభించారు. బస్టాండ్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడారు. 1987లో ఐక్య రాజ్యసమితి జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోగా 1989 జులై 11వ తేదీని ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవంగా పాటించడం జరుగుతుందన్నారు. జనాభా నియంత్రణ కొరకు 61 శాతం లక్ష్యంగా గత సంవత్సరం 54 శాతం సాధించడం జరిగిందన్నారు. ఆశా కార్యకర్తలు, ఇంటింటి సర్వే చేపట్టి కొత్తగా వివాహం జరిగిన మహిళల గుర్తించి 23 సంవత్సరాలు ఉండి ఆరోగ్యంగా ఉన్నప్పుడు గర్భం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. డిఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడు గర్భం దాల్చితేనే గర్భస్రావాల రేటు తగ్గుతుందని, వైద్య సిబ్బంది ఆ దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం ఒక పాపతో కుటుంబ నియంత్రణకు కృషి చేసిన కొండ పద్మను ఆదర్శ కుటుంబంగా గుర్తింస్తూ సన్మానించారు. డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సీతారాంపురం ఇసుక క్వారీ అనుమతులు రద్దు చేయాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు

**ప్రజాపక్షం/వెంకటాపురం:** వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షతనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అధికారులు వెంకటాపురం (మం)సీతారాంపురం గ్రామం ఆలుబాక (జి) పీసా హెబిటేషన్ పరిధిలో ఉంది. కానీ అధికారులు పీసా చట్ట నిబంధనలు ఉల్లంఘించి వేరే పీసా అయినటువంటి బోధపురం గ్రామంలో పీసా గ్రామ సభను తప్పుగా నిర్వహించడం జరిగినది. పిసా నిబంధనలు పాటించాలని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశాలు జారీ చేశారు. సీతారాంపురం గ్రామం ఆలుబాక (జి) పీసా హెబిటేషన్ పరిధిలోనికి వస్తుందని అన్నారు. కానీ అధికారులు పీసా నిబంధనలకు విరుద్ధంగా బోధపురం గ్రామంలో వేరే హెబిటేషన్ అయిన గ్రామంలో పీసా గ్రామ సభను నిర్వహించి జిల్లా పరిపాలన అధికారికి తప్పుడు నివేదిక పంపించడం జరిగినది. జాయింట్ సర్వేలో జియో కోవర్డ్ నెట్స్ కూడా తప్పుగా నివేదిక పెట్టి ఆలుబాక లో తీయాల్సిన ఇసుక ను వేరే పీసా హెబిటేషన్ అయిన బోధపురంలో ఇసుకను తీయడం అనేది పూర్తిగా పీసా చట్ట విరుద్ధమని అన్నారు. తప్పుడు పిసా గ్రామసభను నిర్వహించి తప్పుడు తీర్మానాన్ని ఉన్నత అధికారులకు నివేదిక పంపిన మండల ఎంపీడీఓ మరియు బోధపురం గ్రామపంచాయతీ సెక్రటరీ ను సస్పెండ్ చేయాలి. సీతారాంపురం ఇసు క క్వారీ అనుమతులపై ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐ.టి.డి.ఏ పి.ఓ సమగ్ర విచారణ జరిపి వారి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, బొగ్గుల ప్రశాంత్, తాటి నాగరాజ్, సురిటీ సందీప్,రఘు,సంజయ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్



**ప్రజాపక్షం/వాజేడు:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. వాజేడు మండలంలో యూత్ కాంగ్రెస్ గ్రామ పంచాయతీల కమిటీల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వాజేడు మండల పరిధిలోని ఏడ్జెర్లపల్లి పంచాయతీలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి యువతను తీసుకువచ్చి పార్టీని మరింతగా బలపరిచి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం చేసి విధంగా అందరూ కష్టపడాలన్నారు. ఎజ్జర్లపల్లి గ్రామ పంచాయతీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, ఎజ్జర్లపల్లి మాజీ ఉప సర్పంచ్ అంకెనబోయిన నరసింహారావు, సోషల్ మీడియా నాయకులు చెన్నం సరబాబు, చెన్నం మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.ఎజ్జర్లపల్లి గ్రామ కమిటీఅధ్యక్షులు బట్ట శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కొండ గొర్ల వెంకటేష్ కార్యదర్శి చెన్నం నవీన్ కోశాధికారి వాసం ఆదినారాయణ వీరితోపాటు కార్యవర్గ సభ్యులు 8 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అధ్వానంగా మెదక్-వెల్దుర్తి రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మెదక్ పట్టణానికి నిత్యావసర సరుకుల కోసం, విద్యార్థులు స్కూల్, కళాశాలలకు వెళ్లాలంటే ఈ రోడ్డు మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి.స్కూల్ పిల్లలను ఆటోలో,బస్సుల్లో గుంతల రోడ్డుపై తీసుకెళ్లాలంటే నరకం కనిపిస్తుందని, సరైన సమయానికి గమ్యస్థానానికి చేర్చలేకపోతున్నామని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం సింగిల్ రోడ్డు ఉండటంతో ఎదురుగా వాహనాలు వస్తే ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు చేరి గుంతలు కనిపించని పరిస్థితి దాపురించింది.కొత్త వాహనాలు,పాత వాహనాలైనా ఈ రోడ్డు మీద ప్రయాణం చేశాయంటే రిపేర్లకు వెళ్లాల్సి వస్తుందనడంలో సందేహం లేదు. రాత్రి సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే సాహసమే చేయాల్సిన పరిస్థితి, రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో అత్యవసర సమయాల్లో 108 వాహనం రావడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మెదక్,నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు స్పందించి మెదక్ వెల్దుర్తి రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని,రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కాంట్రాక్టర్ తో మాట్లాడి మరమ్మత్తులు చేపడతాం**

**వెంకటేశం,ఆర్అండ్ బి, డిఈ, మెదక్**

గత ప్రభుత్వం మెదక్ శివారు నుంచి బాలనగర్ గ్రామం వరకు 5 కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మత్తులు కోసం నిధులు మంజూరు చేసింది.రోడ్డు మరమ్మత్తుల కోసం టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు.కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరలో రోడ్డు పనులు చేపడుతాం.

**నాన్ ప్లానింగ్ బిల్లులు రాక రోడ్డు మరమ్మత్తులు ఆలస్యం**

**నాగరాజు,ఆర్అండ్ బి,డిఈ, నర్సాపూర్**

నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం రోడ్డు మరమ్మత్తులు,నూతన రోడ్లకు నాన్ ప్లానింగ్ నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ మారాక పాత పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు రోడ్డు మరమ్మత్తులు చేసేందుకు ముందుకు రావడం లేదు. కాంట్రాక్టర్లు పాత బకాయిలు చెల్లిస్తే పెండింగ్ పనులను చేస్తామన్నారు. మెదక్ వెల్దుర్తి రోడ్డు పనులు చేపట్టేలా కాంట్రాక్టర్, ఉన్నతాధికారులతో మాట్లాడతాం.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బిజెపి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా పేరం గోపికృష్ణ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 54 డివిజన్ బిజెపి యువ నాయకులు చీకటి సతీష్, కొత్తపల్లి రాజ్ కుమార్, కొల్లూరు రాజు, వీరాచారి, బెందరపు రాము, సునీల్ , అభిషేక్ , అరుణ్, రామకృష్ణ, తిరుపతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పండ్ల పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సిసి కెమెరాల బహుకరణ

**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ (శ్రీలక్ష్మి టెంట్ హౌజ్) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.20వేల విలువ చేసే సీసీ కెమెరాలను కొనుగోలు చేసి ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, హెచ్ఎం శ్రీను బాబులకు శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం స్థానికుల బాధ్యత అని అన్నారు. పాఠశాలకు అగంతకులు ఎవరు వచ్చినా, పాఠశాలకు ఎలాంటి నష్టం జరిగినా తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. పాఠశాలకు సీసీ కెమెరాలు అందించిన శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, గ్రామ పెద్దలు అనపురం వెంకన్న, దొడ్డ శ్రీనివాస్, కొమ్ము ప్రభాకర్, ఎద్దు మల్లేశ్, దీకొండ ఎల్లాగౌడ్, పల్లె మహేశ్ పాల్గొన్నారు.

# బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మలేరియా ఉద్యోగి నెల జీతం నిలుపుడలకు ఆదేశించిన కమిషనర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ఉద్యోగులు పనిచేసే వాతవరణాన్ని కల్పించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పాత భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, 2వ, అంతస్తులలోని అన్ని విభాగాలను కమీషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ ల గది, కంట్రోల్ రూమ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, మలేరియా, అకౌంట్, కంప్యూటర్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగాలను పరిశీలించి ఆయా విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది జాబ్ చార్ట్, ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయా అంతస్తులోని పలు విభాగాలలో మరమ్మతులు నిర్వహించుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదనవు కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మలేరియా విభాగంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మలేరియా విభాగం ఉద్యోగిని గమనించిన కమిషనర్ వెంటనే అతని ఈ నెల జీతం మంజూరు చేయకూడదని (నిలుపుద) అదనపు కమిషనర్ కు ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా అదనపు కమీషనర్ జోనా, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, పర్యవేక్షకులు ఆనంద్, రామకృష్ణ, దేవేందర్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మానసిక సమస్యలపై అవగాహన



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ జిల్లా పరిషత్ హై స్కూల్, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రహసిత్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మానసిక సమస్యలు అయినటువంటి జ్ఞాపకశక్తి సమస్యలు, పరీక్షల భయం, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడి ఆందోళన, ఒంటరిగా అనిపించడం, అలాగే విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్ గురించి వివరించారు. అలాగే మాదక ద్రవ్యాలు అయినటువంటి డ్రగ్స్, గంజాయి, కొకైను, పొగాకు సంబంధించిన చుట్ట, బీడీ, సిగరెటు ఉపయోగించడం వలన కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు ఎవరైనా ఎలాంటి మానసిక సమస్యలు, చెడు వ్యసనాలకు బానిసలైన, వాడి నుండి విముక్తి పొందడానికి టేందడానికి 14416 కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో మంచి స్థాయికి రావాలని ఆలోచన ఉంటే ఇలాంటి చెడు వ్యసనాలు, మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి రమా, కళాశాల లెక్చరర్స్, సోషల్ వర్కర్ నరేష్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల బహుకరణ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ మండలంలోని ఎల్లంల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 50 మందికి గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ బ్యాగులు బహుకరించారు. సొసైటీ అధ్యోక్షులు బత్తిని నరేష్, ఉపాధ్యక్షులు ఉజ్జని నరేష్, గాడిపెల్లి రఘువీరారెడ్డిలు స్కూల్ బ్యాగ్‌లు ఇవ్వగా వాటిని చేగూరి అంజయ్య చేతుల మీదులుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎల్లంల గ్రామంలో చదువుకొని ఇతర దేశాల్లో స్థిరపడిన యువకులు తన గ్రామానికి ఏమైనా చేయాలనే ఆలోచనతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపినీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పా

# రాబోయే రోజులు బిఆర్ఎస్‌వే ఖబడ్దార్

### మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని, ఓపిక పడుతున్నామని, మమ్మల్ని రెచ్చగొడుతున్నారని మరో మూడు సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుంది ఖబడ్దార్ అని కాంగ్రెస్ నాయకులను మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హెచ్చరించారు. మహబూబాబాద్‌లో శంకర్‌నాయక్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ యువ గర్జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పనిచేసే బుద్ధిలేదని, హామీలను నెరవేర్చే శక్తి లేదని ఆయన విమర్శించారు.ఇటీవల కాంగ్రెస్‌కు చెందిన ఆరుగు మంత్రులు మానుకోటకు వచ్చి తాను తీసుకువచ్చిన నిధులకు సంబంధించిన పనులనే మళ్ళీ రీ డిజైనింగ్ చేశారు. ఇదేనా మీ తెలివా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలను ఎలా కాపాడుకోవాలో కాంగ్రెస్‌కు తెలియదని, ఎస్‌సి,ఎస్‌టి,బిసి, సబ్బండ జాతుల గురించి ఆలోచించారు. రైతుల గురించి ఆలోచించాలి, మహిళల గురించి ఆలోచించాలి అంతే తప్ప బిఆర్ఎస్ ఇచ్చిన నిధులు రీడిజైనింగ్ చేయడం కాదని శంకర్‌నాయక్ ఎద్దేవా చేశారు. మానుకోటలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ మార్కు ఉండాలని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మానుకోట సుందరీకరణలో భాగంగా రెండు సంవ్సరాల క్రితం మానుకోట సెంటర్లలో ఏర్పాటుచేసిన ఫౌంటెయిన్‌లను తొలగించి వాటి స్థానంలో తిరిగి నిర్మాణాలు చేపట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా అని శంకర్‌నాయక్ ప్రశ్నించారు. చెరువులు తెగిపోయిన రెండు సంవత్సరాలైన 18నెలల్లో తట్టెడు మట్టి కూడా పోయలేదని, పొద్దున్న లేస్తే కెసిఆర్, కెటిఆర్ కుటుంబాన్ని తిట్టడం, విమర్శించడం తప్ప హామీలు అమలు గురించి ఆలోచన లేదా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులను ప్రశ్నించారు. సమయానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే దమ్ము కూడా కాంగ్రెస్‌కు లేదన్నారు. రాబోయే స్థానికి సంస్తల ఎన్నికల్లో మీ సత్తా చూపాలి, మీ గ్రామాన్ని కాపాడుకోవాలి, మీ మండలాన్ని కాపాడుకోవాలని ఎన్నికల్లో బిఆర్ఎస్ పౌరుషాన్ని చూపించాలని శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రంజిత్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దామోదర్, గంధసిరి ఉప్పలయ్య, ఆవుల వెంకన్న, కిషన్, సుధగాని మురళి, షరీఫ్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ :** అర్హులైన దంపతులకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సమావేశ మందిరంలో మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డాక్టర్ ఏ అప్పయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా 820 కోట్లు ఉండగా అందులో 146 కోట్ల జనాభాతో మన భారతదేశం ప్రపంచంల్లోనే మొదటి స్థానంలో ఉందని, ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల్ల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం, నినాదం శారీరకంగా మానసికంగ్గా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయంలకు అనుగుణంగా అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇతర ప్రభుత్వ విభాగాల వారితో సమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాల నియంత్రణ, శారీరకంగా, మానసికంగా సంసిద్ధంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించడం, కొత్తగా పెళ్లయిన దంపతులకు అలాగే మొదటి సంతానం కలిగి ఉన్న దంపతులకు కాన్పుల మధ్య 23 సంవత్సరముల వ్యవధి గురించి, అందుకోసం అందుబాటులో ఉన్న వివిధ పద్ధతులను అవగాహన కలిగించాలని సూచించారు. ప్రస వం అయిన తరువాత ఆసుపత్రిలో ఉన్నప్పుడే పిపి ఐయూసీడీని కాన్పుల మధ్య వ్యవధి కొరకు అమర్చే వీలు ఉందన్నారు. ఈ సమావేశంలో జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తెదర్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ గీత, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు చంద్రశేఖర్, ఎస్ శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ అధికారులు నెహ్రూ చంద్, మాధవరెడ్డి, హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి , ఖాదర్ అబ్బాస్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారులు రామేశ్వరి,లీలా, సురేఖ,హెల్త్ సూపర్వైజర్లు బజిలీస్ అమ్మ, రమేష్ , విప్లవ్ కుమార్,రాజేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సరిత కిరణ్మయి, ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు, సెయింట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా గ్రామానికి చెందిన యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన రాష్ట్ర దివ్యాంగుల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ కాలుకి ఆపరేషన్ జరిగి హాస్పిటల్ నుండి ఇంటికి చేరుకోగా ఆయనను పరామర్శించారు. అంతేగాకుండా గ్రామానికి చెందిన యాకూబ్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు శ్రీనివాస్, లింగయ్య, భాస్కర్, శ్రీను, యువజన నాయకులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ప్రపంచం జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ యువజన సంఘం ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాదావత్ అశోక్ మాట్లాడుతూ దేశ వనరులు సరిపడేలా నిర్వహించుకోవాలంటే జనాభా నియంత్రణ ఖచ్చితంగా అవసరమని, జనాభా పెరిగే కొద్ది జాబ్స్ తగ్గుతాయని, సవాళ్లు పెరుగుతాయన్నారు. వనరుల కొరత ఏర్పడుతుందన్నారు. ఇతర ఇబ్బందులతో పాటు క్రైమ్ రేట్ పెరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మామిడి శంకర్, బిక్షపతి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవిచంద్ర, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, రవితేజ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళను బెదిరించి దోపిడీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర లో మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన బండారు యాకయ్య చిరు వ్యాపారం చేస్తూ జీవిస్తున్న యాకయ్య పనిపై పక్క ఊరికి వెళ్ళిన సందర్భంలో షాప్ లో ఉన్న అతని భార్య బండారు నిరోష గమనించిన ఇద్దరు రాగాంతకులు మొహానికి మాస్కులు పెట్టుకొని ఇంట్లోకి చొరబడి కత్తి చూపెట్టి బెదిరించి నిరోషా మెడపై ఉన్న బంగారు పుస్తెలతాడు చెవుల కమ్మలు, బీరువాలో ఉన్న పదివేల రూపాయలు దోచుకుపోయిన అగంతకులు, విషయం తెలిసిన నెక్కొండ పోలీస్ స్టేషన్ సందర్శన కోసం వచ్చిన అడిషనల్ ఎస్పీ అంకిత్ కుమార్ సీఐ సన్నాయిల శ్రీనివాస్ ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గత వారం రోజుల క్రితమే చిట్టి మహిళా సంఘం ద్వారా డబ్బులు వచ్చినవి పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు మహిళపై కత్తి పెట్టి ఇలా దోచుకు వెళ్లిపోవడం గ్రామంలోని ప్రజలందరూ ఆశ్చర్యానికి ఆందోళనకు గురిచేసింది పోలీసులు వివరాల సేకరించి కేసు జాతీయం చేస్తున్నట్టు ఎస్సై మహేందర్ తెలిపారు.

## జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వయించి నిరసన తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమీషనర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణ సమ్యలపై అధ్యయన యాత్ర నిర్వయించడం జరిగిందన్నారు. పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, బూడిద గోపి, పొత్కనూరి ఉపేందర్, కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి, బొట్ల శ్రావన్, చందు, శ్రీకాంత్, మహేందర్, గౌసియా, నాజియా, శాంత తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించండి

## నగర మేయర్ గుండు సుధారాణి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ప్లాస్టిక్ రహిత వరంగల్ మహానగరంగా తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజారోగ్య విభాగం, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అంశాల పై (డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లతో) నిర్వహించిన సమావేశంలో మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అంకితభావంతో కృషి చేయాలని, 120 మైక్రాన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడితే పర్యావరణం తో పాటు మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ ప్రత్యామ్నంగా వినియోగం తర్వాత కంపోస్ట్ గా మారే పర్యావరణానికి విఘాతం కలిగించని బయో డిగ్రేడబుల్ సంచులు ,వస్త్ర, జ్యూట్ సంచులు నిత్యజీవితం లో వాడేలా అవగాహన కల్పించాలన్నారు. మహా నగరంలో ప్లాస్టిక్ సంబంధ ఉత్పత్తులు విక్రయించే దుకాణదారులు ఎలాంటి ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరుపకూడదని, స్టోర్ లో నిలువ ఉండకూడదని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందజేయాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే లక్ష రూపాయల జరిమానా తో పాటు దుకాణాన్ని మూసివేసి, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు రవాణా చేసిన వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ హోల్ సేల్, రిటైల్ వ్యాపారాలు కార్పొరేషన్ కు సహకరిస్తూ పర్యావరణ హితం కోసం పాటు పడుతూ ప్లాస్టిక్ రహిత నగరం గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ మహానగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మనుషుల ద్వారా సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడాన్ని చట్టం నిషేధించిందని, కేవలం యంత్రాల ద్వారా మాత్రమే శుభ్రపరుచుకోవాలని ఇందుకోసం కార్పొరేషన్ తరపున 14420 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఇట్టి నెంబర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం డి స్లడ్జింగ్ ఆపరేటర్లకు మేయర్, కమిషనర్ లు రక్షక కవచాలు అందజేశారు. ఈ సమావేశంలో ఆదనవు కమిషనర్ జోనా, సీ ఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి, శ్వేతా, స్లడ్జింగ్ ఆపరేటర్లు, నగరంలోని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కు మరుగు దొడ్లు మంజూరు చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ ఎంపిపి రాణీ బాయి రామారావు శుక్రవారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగు దొడ్లు సరిగా లేక పోవడంతో విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపిపి రాణీ బాయి రామారావు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 5 లక్షల రూపాయలు మంజూరు చేసారని తెలిపారు.విద్యార్థినీల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని తమసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించారు. అనంతరం మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల వివరాలు తెలుసుకుని ఎంతమందికి నోటీసులు జారీ చేసారని ప్రశ్నించారు.మండలంలో మొత్తం 6510 దరఖాస్తులు రాగా 412 మందికి నోటీసులు జారీ చేసామని తహసీల్దార్ నాగరాజు తెలపగా వచ్చిన దరఖాస్తులను పూర్తిగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆగస్ట్ 15 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు,ఆర్ఐ వెకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ కొండా

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**శుక్రవారం రోజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి, మర్యాద పూర్వకంగా వారి క్యాంపు కార్యాలయం ఓ సిటీ, కాశిబుగ్గ,వరంగల్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. పుట్టినరోజు సందర్బంగా వారు పనిచేసే కార్యకర్తలకు కొండా ఎల్లప్పు డు అండగా నేను వుంటా అని హామీ ఇచ్చారు. కాగా ఈ సందర్బంగా సోమ లక్ష్మి వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# మార్కెట్ చార్జీలన్నీ రైతు పంట కొనుగోలుదారుడే చెల్లించాలి

## ఎఐకెఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** మార్కెట్ చార్జీలన్నీ రైతు పంట కొనుగోలుదారుడే చెల్లించాలని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు నాయకత్వంలో సందర్శించారు. రైతు ప్రతినిధి బృందానికి జోద్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి రాంసింగ్ సిసోడియా, జోద్పూర్ పండ్లు కూరగాయల మార్కెట్ సెక్రటరీ దుర్గారామ్, జోద్పూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజేందర్, పరివార్ కార్యదర్శి ధర్మేందర్ బండారి, కార్మిక నాయకులు సకూర్ ఫోరీలు స్వాగతం పలికి ఆహ్వానించారు. రాజస్థాన్ ప్రభుత్వం జోద్పూర్ వ్యవసాయ మార్కెట్‌లో అమలు జరుపుతున్న విధానాలను ప్రతినిధి బృందానికి కార్యదర్శి రాంసింగ్ సిసోడియా వివరిస్తూ రైతుల నుండి పంట దిగుమతి చార్జీలు మినహా ఎటువంటి మార్కెట్ చార్జీలు వసూలు చేయమని, మార్కెట్ సెస్ 100 కి 1 రూపాయి 50 పైసల చొప్పున కార్మిక చార్జీలు నూటికి మూడు రూపాయల 60 పైసల వరకు పంట కొనుగోలుదారుడు చెల్లిస్తాడని, మార్కెట్ కమిటీ నుండి కార్మికుల చార్జీలు చెల్లించగా మార్కెట్ ఆదాయం సంవత్సరానికి సుమారు రూ.10 కోట్లు రాబడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల వ్యవసాయ మార్కెట్లలో రైతు పంటలను విక్రయించే కమిషన్ ఏజెంట్లు అనగా ఆర్థిదారులు రైతుల నుండి కమిషన్, నగదు కమిషన్, మునిం, దానం, ధర్మం, కూటుకు కిలో, పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తూ పీక్కు తింటున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులుమాదం తిరుపతి, సంగతి సాంబయ్య, ఎన్. చంద్రశేఖర్, మాదం తిరుపతి, సందేపోగు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో ప్రమాదంలో పౌర హక్కులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిజెపి పాలనలో ప్రమాదంలో పౌర హక్కులని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు పూనుకొవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓంకార్ ఉద్యమాలు ఆదర్శమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్‌చేశారు. ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామ పక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ జిల్లా నాయకుడు అక్క పెల్లి రమేష్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఎలకంటి రాజేందర్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లేపల్లి ప్రణయ్ దీప్, టీజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, డిబిఆర్ఎస్ అందే రవి లు మట్లాడుతూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ఈడి, సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని, అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని, అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, ఏఐఎఫిడిఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, కర్నే సాంబయ్య, సింగరబోయిన కట్టయ్య, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌లో ఎసి ప్రెస్‌మీట్ హాల్ ప్రారంభం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన ప్రెస్ మీట్ హాల్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు. ప్రెస్ మీట్ కోసం వచ్చే వారికి, మీడియాకు ప్రత్యేకంగా కుర్చీలు, హాల్ లో ఆధునిక లైటింగ్ సౌకర్యంతో పాటు ఏసీలు ఏర్పాటు చేశారు. క్లబ్ అభివృద్ధిలో భాగంగా అవసరమైన శాశ్వత పనులను చేస్తున్నామని ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయీంపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు,ఎండీ నయీంపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు బాధ్యతగా క్షయ నియంత్రణలో పాల్గొనాలి




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**ప్రతి పౌరుడు బాధ్యతగా క్షయ వ్యాధి నియంత్రణ పాల్గొన్నప్పుడే క్షయ వ్యాధిని అంతమొందించవచ్చునని ములుగు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. టిబి ముక్త భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా క్షయ వ్యాధి నియంత్రణలో పాల్గొన్నప్పుడే ములుగు జిల్లాలో క్షయ వ్యాధిని అంతమొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రంమలో తల్లి ఆరోగ్యం, పోషకాహారం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి డాక్టర్ నాగ అన్వేష్, కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత, డెమో సంపత్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, డిపిఎం సాంబయ్య, ఎస్ఓ స్వరూప రాణి, టివి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య, రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన బిఆర్ఎస్ ములుగు ఇన్‌చార్జి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావుని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి హైదరాబాద్‌లో ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి చుక్క రమేష్ ఆత్మహత్యకు గల కారణాల గురించి, ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ఆదివాసులు వేసుకున్న గుడిసెలు అటవీశాఖ అధికారులు కూల్చివేయడం జరిగిందని, అదేవిధంగా ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారి మీద పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని అట్టి విషయాన్ని బడే నాగజ్యోతి హరీష్‌రావుకు వివరించారు.



## పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ

### జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** ప్రాథమిక పశువైద్యశాలను మెదక్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం హాస్పిటల్ లోని పలు రిజిస్టర్ హెచ్‌యెస్, బిక్యూ, ఎల్‌యెస్‌డి. వ్యాక్సిన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సీజనల్ వ్యాధుల పట్ల,అకాల వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉందని వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉంచకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ పర్వీన్ పాతిమా,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## శభకార్యాల్లో ప్రముఖులు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి దంపతుల మనవడి నామకరణ మహోత్సవం శివ్వంపేటలోని జేకే గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరై సాయిగౌడ్, శ్రావణి కుమారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు రమణాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బండారి గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, కొడకంచి సుదర్శన్‌గౌడ్, లక్ష్మి కాంతరావు, మంతూరి రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో గ్రామపంచాయతీల అభివృద్ధి

### -నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** బిఆర్ఎస్ పరిపాలనలోనే గ్రామ పంచాయతీలు మరింత అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నాపూర్ గ్రామంలో రూ. 20లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని తాజా మాజీ సర్పంచ్ బోళ్ల భారతిభిక్షపతితో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ హాయంలో తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ది అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం బలంగా ఉందని, వచ్చే స్థానిక ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు రమణాగౌడ్, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నాయకులు రాంచందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, బోళ్ల ఆంజనేయులు, భిక్షపతిరెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, నర్సింగరావు, లక్ష్మ ణ్, శ్రీశైలంయాదవ్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి

### రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



**ప్రజాపక్షం/గజ్వేల్:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపుపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం ఎమ్మెల్సీ కవిత, బీసీ యునైటెడ్ ఫ్రంట్ విజయమని తెలంగాణ రా ష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు యాదగిరి ముదిరా జ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అయితే వ చ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమ లు చేయాలని ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో రాష్ట్రంలోని బీసీ సంఘాలు సంఘటితమై ఉద్యమించగా, కాంగ్రెస్ ప్ర భుత్వం దిగిరాక తప్పలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ పెంపుకు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం 2018 సవరణకు ఆర్డినెన్స్ తెస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం కాకుండా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తూ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకు తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని, అవసరమైన పక్షంలో ప్రధాని మోడీ, రాష్ట్రపతిలను కలిసేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని సూచించారు. తద్వారా మాత్రమే అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాలకు విద్యా, ఉద్యోగ తదితర రంగాల్లో న్యాయం జరుగుతుందని వివరించారు. కాగా ప్రభుత్వం నుండి సానుకూ ల నిర్ణయం వస్తుండడంతో జూలై 17న తలపెట్టిన రైలు రో కో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు తా త్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రా ష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ప్రకటించారు.

## యువ నేత సంతోష్‌కు చక్కటి భవిష్యత్తు

### మాజీ మంత్రి హరీష్ రావు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ యువనేత నేతి చిన్న సంతోష్ గుప్త కు చక్కటి రాజకీయ భవిష్యత్తు ఉందని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. శుక్రవారం సంతోష్ గుప్త తన జన్మదినాన్ని పురస్కరించుకొని హరీష్ రావు ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మిఠాయి తినిపించి శాలువాతో సత్కరించారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంతోష్ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాజకీయ నేపథ్యం కలిగిన సంతోష్ గత దశాబ్ద కాలంగా మున్సిపల్ పరిధిలో ఫ్రండ్స్ ఫర్ యు సేవా సంస్థ ద్వారా పేదల అభ్యున్నతికి వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతూ తాత మాజీ ఎంపీపీ రాజయ్య గుప్త, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త అడుగుజాడల్లో నడుస్తూ మంచి గుర్తింపు పొందారు.విద్యార్థులకు యూనిఫాం, షూస్, స్టడీ మెటీరియల్స్ అందజేయగా, జాతీయ క్రీడాకారిణి రాణి, ఆటో కార్మికుడు యూసుఫ్ లకు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రజ్ఞాపూర్ అంగన్వాడి కేంద్రానికి రెండు ఫ్యాన్లు పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సిఎం రేవంత్ రెడ్డి సానుకూలం

### త్వరలోనే... చక్కటి పిఆర్సి సాధించబోతున్నాం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన శేరిపల్లి ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం కాయిత రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ సాధించుకున్న ఘనత సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. చారిత్రాత్మక నిర్ణయాలతో పిఆర్టియు సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక సమస్యలు పరిష్కరించుకుంటుండగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా కౌన్సిలింగ్ విధానం, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంల పోస్టుల మంజూరి సాధించి మొనగాడి సంఘంగా పేరు తీర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 72 వేల మంది సభ్యులతో పటిష్టంగా ఉన్న పీఆర్టీయూ ఎలాంటి బేషజాలు, పట్టింపులకు పోకుండా ప్రభుత్వానికి ప్రాదినిత్యం చేస్తూ ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు గుర్తు చేశారు. అయితే 30 శాతం పిఆర్సి సాధించగా, త్వరలోనే చక్క టి పిఆర్సి దక్కరున్నట్లు పేర్కొన్నారు. కాగా రాష్ట్ర సంఘ బాధ్యులు ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తుండగా, సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘం బాగుంటేనే చక్కటి ఫలితాలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ, రాష్ట్ర, మండలాల విద్యాధికారులు సునీత, ఉదయ భాస్కర్, జిల్లా సంఘ నేతలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా పదవీ విరమణ పొందుతున్న కాయిత రమాదేవిని పిఆర్టియుతోపాటు వివిధ సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.



## కాలనీ సమస్య తీర్చిన మున్సిపాలిటీ

### 25 లక్షలతో మురికి కాలువ నిర్మాణ పనులు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మున్సిపాలిటీలోని పదవ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో మురికి కాలువ నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి. ఈ కాలనీలో మురికి కాలువ అధ్వానంగా ఉండడంతో ఆయా ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు వర్షపు నీరు అక్కడక్కడ నిలిచి మురికి నీరు నుంచి వెలువడే దుర్వాసనతో మురికి కాలువ పక్కన ఉన్న ఇండ్ల వారు దుర్వాసనతో అనేక ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా మురికి నీరు పై దోమలు వాలి చుట్టుపక్కల ఇండ్లవారికి దోమల బెడదతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని కాలనీవాసులు అన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మున్సిపల్ అధికారులు స్పందించి కాలువ నిర్మాణం కోసం 25 లక్షలు మంజూరు చేయగా ఆ నిధులతో ప్రస్తుత 175 మీటర్ల వరకు మురికి కాలువ నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి. ఈ కాలువ నిర్మాణంతో తమ ఇబ్బందులు తొలగనున్నాయని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను మున్సిపల్ ఏఈ కిష్టయ్య సందర్శించి పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టే విధంగా చూడాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

## కళాశాలలో మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ ఐటి, విష్ణు వైపర్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ వన మహోత్సవ 2005 కార్యక్రమంలో భాగంగా బివిఆర్ఐటి, విష్ణువైఫర్ కళాశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాం సింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, నర్సాపూర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్, ఇతర ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ డాక్టర్ సురేష్ తో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగామైనంపల్లిని కలిసిన ఆంజనేయులు గౌడ్

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి నివాసానికి వెళ్లి, ఆంజనేయులు గౌడ్, మైనంపల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ జన్మదిన అయినందున మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆంజనేయులు గౌడ్ ను శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, శ్రావణ్, దాడిగ నరేష్, రవీందర్ యాదవ్ సాయి గౌడ్ తదితరులు ఉన్నారు.

## కల్లు డిపోలపై ఆకస్మిత తనిఖీలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలీస్, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కల్లు డిపో లపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండలంలోని ఆయా గ్రామాలలో కల్లు డిపోలపై దాడులు నిర్వహించి తనిఖీ చేయడం జరిగింది. నిషేధిత మత్తు పదార్థాలు వాడిన లేదా గంజాయి సరఫరా జరిగిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ఎస్ఐ రాజేష్, ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ప్రజాపక్షం/కొండాపూర్ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించారు. అదే విధంగా స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థికి రూ. 5 వేలు, 10/10 వచ్చిన వారికి రూ. నగదు అందజేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పి. రామకృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా చైర్మేన్ రాముడు గౌడ్, విజయేందర్ రెడ్డి, లాడే మల్లేశం, రాంగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

-ఎస్ఐ బి.సౌజన్య

ప్రజాపక్షం/బెజ్జంకి: సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ బి.సౌజన్య అన్నారు.సిద్దిపేట సిపి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో ఎస్ఐ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సైబర్ నేరాల వలన జరుగుతున్న మోసాలపై అవగాహన అవగాహన కల్పించారు.వాహనదారులు.సిసి కెమోరాలతో నేరాలను నియంత్రించవచ్చని వాటి ప్రముఖ్యతను గ్రామస్తులకు వివరించారు.అనంతరం గ్రామ పోలీస్ అధికారి కోడిశెల శ్రీనివాస్ గ్రామంలో పర్యటించి సిసి కెమోరాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలోని పెద్దలు,దుకాణ సముదాయ నిర్వాహకుల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమోరాలను ఎస్ఐ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

ప్రజాపక్షం/బెజ్జంకి: మండల పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ఉన్నందున ఎటువంటి బైక్ ర్యాలీలు,ఇతరాత్ర కార్యక్రమాలు చేపట్టకూడదని ఎస్ఐ బి.సౌజన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.షరతులను ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఈశాన్యంలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/నిజాంపేట్ : వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా నిజాంపేట మండలం రాంపూర్, నగరం గ్రామాలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి డ్రై డే డ్రై డే పరిసరాల పరిశుభ్రత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని మురుగు కాలువలు శుభ్రపరచాలని దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటూ అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ నగరం తండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎంపీడీవో రాజిరెడ్డి ఎంపీఓ ప్రవీణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈమాద్, ప్రీతి కార్యదర్శులు హరీష్ హుస్సేన్ చంద్రహాసన్, ఆశా వర్కర్ ఏఎన్ఎం అంగన్వాడి టీచర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా లక్ష్మణ్ గౌడ్, రవి నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారం నియమానికి దరఖాస్తు చేసుకోండి

డిఆర్ఓ పద్మజ రాణి



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : గ్రామ పాలన అధికారు లు నియామకానికి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కా ర్యాలయం నుంచి నోటిఫికేషన్ జారీ అయినట్లు డిఆర్ఓ ప ద్మజ రాణి ప్రకటనలో తెలిపారు. గతంలో వీఆర్వోలుగా, విఆర్ఏలుగా పని చేసి ఉన్నవారు. గ్రామపరిపాలన అధికారులుగా పనిచేయడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 16వరకు దరఖాస్తు చివరి తేదీ అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గూగుల్ పాంhttps://formsg. gle/BDToM Sak Rc PoivWA ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : పటాన్‌చెరు శాసన స భ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,బిఆర్ఎస్ నాయకులు మదిరి పృథ్వీరాజ్ లు కలిసి పటాన్ చెరు పట్టణ పరిధిలోని వివిధ కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి దిశగా మౌళిక సదుపాయాల కల్పనపై నిరంతరం కృషి కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ ,వీధిదీపాలు, వంటి ప్రాధాన్య అంశాలపై దృష్టి సారించాము . కాలనీల్లో ఉన్న అవసరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ పనులు పూర్తయ్యాక నివాసితుల జీవన ప్రమాణాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రజల సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ ,టప్ప కుమార్, నర్సింహా రెడ్డి, సంజీవ్‌రెడ్డి ఎట్టయ్య, మాణిక్యం, నివర్తి ,సత్తయ్య, శ్యామ్ నాగరాజు, భరత్ పట్టణ పురప్రముఖులు కుల సంఘాల సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మీద కేసులంటే అధికార పార్టీ భయం

మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడమంటే అధికార పార్టీ భయంలో ఉందని,మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అభివృద్ధి పై చర్చకు సిద్ధమా...?అని, ఉద్యమ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడితే ఖాబర్దార్ అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ ,పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున గౌడ్, మామిళ్ల ఆంజనేయులు, నాయకులు న్యాయవాది జీవన్ రావు లు మాట్లాడుతూ, తెలంగాణ భవన్ లో కేటీఆర్ గతంలో సిద్దిపేటలో పందులు, మెదక్ లో గాడిదలు ఉన్నాయి, అన్నారే గాని ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ అనలేదని తెలిపారు. కావాలని మెదక్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కొనసాగించలేక పోతున్న పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను ఇప్పటివరకు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని గుర్తు చేశారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం మహిళలకు 2500, వందలు, రాజీవ్ యువ వికాస్, కళ్యాణ లక్ష్మి పథకం.. తులం బంగారం ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా ప్రజలు గులాబీ పార్టీ వైపే మొగ్గు చూపుతారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా సక్రమంగా యూరియా సరఫరా చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం గోస తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, సోహెల్, పట్టణ పార్టీ కో కన్వీనర్ జుబేర్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



## కళ్ళకల్ లో బోనాల పండుగ పై గ్రామ సభ

రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్

ప్రజాపక్షం/మనోహరాబాద్: కళ్ళకల్ గ్రామంలో బోనాల పండుగ జరిపేందుకు గ్రామస్తులతో కలిసి గ్రామ సభ నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు,కళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు.మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో శుక్రవారం నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు, గ్రామ పెద్దలతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే గ్రామ దేవతలకు బోనాల పండుగ గురించి గ్రామస్తులతో చర్చించి తేదీని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గోపాల్, ఉట్ల సత్యనారాయణ, ఎర్రవలి నర్సింహ, కొత్తకాపు శ్రీనివాస్, కటిక అశోక్, బీజేపీ నాయకులు కొత్తూరి మల్లేష్,బోలబోయిన ఎల్లేష్ యాదవ్,వర్గంటి మురళి, బిఆర్ఎస్ నాయకులు బొల్లబోయిన రాజు యాదవ్, చాకలి బాలేష్, గ్రామానికి సంబంధించిన కుల సంఘాల నాయకులు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు అన్ని చట్టలపైన అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవాని చంద్ర ఆదేశాల ప్రకారం శుక్రవారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేట నందు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలన్నారు. ర్యాగింగ్, ఫోక్సో చట్టం ,యాసిడ్ ఏటాక్ చట్టాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డి ని సంప్రదించాలని తెలిపారు.

## దైవ చింతన అలవర్చుకోవాలి

- భజన మండలికి ఘన సన్మానం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని శ్రీ రామకోటి రామరాజు అన్నారు. వంద వారాలు పూర్తి చేసుకున్న మార్కండేయ భజన మండలిని శ్రీ రామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో 100 వారాల పాటు 20 మంది భక్తులు నియమ నిష్టలతో అత్యంత భక్తి శ్రద్ధలతో భజన చేయడం అభినందనీయమని అన్నారు. భగవంతుని సేవకు మించిన సంపద ప్రపంచంలో మరోకటి లేదన్నారు. అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రితో పాటు 20 మంది భక్త బృందానికి శ్రీ సీతారాముల ఫోటోలు అందజేసిన సత్కరించారు.



## కాంగ్రెస్ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష

- డిసిసి కార్యదర్శి మీసం నాగరాజు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులపై బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. ఎవరి హయాంలో రైతుల సంక్షేమానికి కృషిచేసారో వివరించేందుకు దమ్ముంటే కెసిఆర్ అసెంబ్లీకి రావాలన్నారు. శుక్రవారం బిఆర్ఎస్.బిజెపి పార్టీ నుండి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కొనియాడారు. ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా సిఎం రేవంత్‌రెడ్డి,ఇతర మంత్రులు పథకాలు ప్రవేశపెడుతుంటే చూస్తు ఓర్వలేక మాజీ మంత్రులు కెటిఆర్.హరీష్‌రావులు చిల్లరగా వ్యవహరిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు వీరిని నమ్మే స్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ మునిగిపోతున్న నావ ఉనికి కోసమే బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తాందని ధీమాను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కురటి రాజయ్య, నర్సింలు, చంద్రశేఖర్, మందపల్లి సంపత్, కొమ్మురాజుల స్వామి, లెంక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## సిఎస్ఆర్ నిదులు పారదర్శకంగా వినియోగించాలి

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సిఎస్ఆర్ నిధులతో చేపట్టే పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తన చాంబర్‌లో జిల్లాలో సిఎస్ఆర్‌నిదులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశ్రమ వైద్య ఆరోగ్యశాఖ,విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని భారీ మధ్యతరహ చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు అందజేస్తున్నాయన్నారు.నిధులతో జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ,విద్యాశాఖ లోసిఎస్ఆర్ నిదుల కింద చేపట్టిన అబివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టబోయే ప్రతి పనిని ముందుగా పరిశీలించి ఆమోదం తెలిపే విదంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కోసం సిఎస్ఆర్ నిదులు వెచ్చించాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సిపిఓ బాల శౌరి, డిసిహెచ్ ఓ సంగారెడ్డి జిల్లా వైదాధికారిణి గాయిత్రిదేవి, డిఈఓ వెంకటేశ్వర్లు పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

-జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశే ఖర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం 11 జులై 2025 ఉదయం 10 గంటలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా పరిషత్ నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాబా 500 కోట్లకు చేరిన రోజు గుర్తుగా 1989 నుండి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపకుంటున్నాం అన్నారు. అధిక జనాబా వల్ల కలిగే అనర్థాలు పరిమితి సంతానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా 819 కోట్లకు చేరగా 146 కోట్లతో జనబాతో ఉన్న (ప్రపంచ జనాభాలో 17.8 శాతం భారతదేశం మొదటిస్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుటుంబ సంక్షేమ కార్యక్రమాల వలన సగటు సంతాన ఉత్పత్తి రేటు 1.6 తో దేశ సగటుతో 2.1 పోలిస్తే చాలా మెరుగ్గా ఉన్నామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గాయిత్రి దేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం డబ్ల్యుహెచ్ఓ ఇచ్చిన నినాదం శారీరకంగా మానసికంగా సిద్దంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం ప్రపంచవ్యాప్తంగ ఈ రోజు ప్రపంచ జనాభాదినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ మనోహర్‌రెడ్డి జహీరాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ సంధ్యారాణి నారాయణ ఖేడ్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఆంధ్ర మహిళా సభ విద్యార్థులు అంబెద్కర్ ఓకేషనల్ పారామెడికల్ కోర్స్ విద్యార్థులు అర్బన్ హెల్త్ సెంటర్స్ స్టాప్ ఆశలు డిఎంహెచ్ఓ స్టాప్ ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా



**ప్రజాపక్షం/కొహెడ :** సిద్దిపేట జిల్లా కొహెడ మండలం వింజపల్లి గ్రామ శివారులో మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల కోసం అని చెప్పుకుంటూ మూడు బొలెరో వాహనాలు ఇసుకను లోడ్‌తో వింజపల్లి గ్రామం నుండి చిన్నకోదూరు, బెజ్జంకి మండలాలకు అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని నమ్మదగిన సమాచారంతో కొహెడ పోలీసులు వెళ్ళి బొలెరో వాహనాలను అక్కరవేణి జంపయ్య తండ్రి రాజమల్లు గ్రామం వింజపల్లి వాహనం నెంబర్ టీఎస్ 36టీఏ4908, గర్రెపల్లి శ్రావణ్ తండ్రి రాములు గ్రామం వింజపల్లి, టీజీ36టీ0533, గీకురు ప్రశాంత్ తండ్రి సంపత్ వింజపల్లి టీజీ36టీ0241, అప్పల సంపత్ తండ్రి రాజయ్య గ్రామం ఇందుర్తి చిగురుమామిడి మండలం టీఎస్15యుసీ1178లను పట్టుకొని తగిన చర్య తీసుకోవడం జరిగిందని, అక్రమంగా ఇసుక రవాణా జరిపిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇవిఎం గోదాంలను పరిశీలించిన ఎన్నికల అధికారి హరిసింగ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్రంలోని ఈవిఎం,గోదాంల తనిఖీలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా లోని ఈవిఎం గోదాంలను అదనపు చీఫ్ ఎన్నికల అధికారి, ఈవిఎం నోడల్ అధికారి హరిసింగ్, ఈవిఎం కన్సలెన్సి అధికారి ప్రసాద్, జిల్లా కలెక్టర్ హైమావతి. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలసి పరిశీలించారు. శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదాంలను పరిశీలించి లాగ్ బుక్‌ని వేరిఫై చేసి అందులో సంతకం చేశారు. సెక్యూరిటీ సిసి కెమెరాలు , మానిటరింగ్ రూం పనితీరును పరిశీలించారు. ఈవిఎం గోదాం చుట్టు 24/7 గంటల పాటు గట్టి బందోబస్తుతో విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారులు తరుచు పర్యావేక్షణ చేయాలని ఆదేశించారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన సాగాలి

-ఎంఈఓ బచ్చలి సత్తయ్య

**ప్రజాపక్షం/కొండపాక:** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెంపొందించాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని బొబ్బాయిపల్లి ప్రాథమిక పాఠశాల మంగోల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని తెలిపారు.బేస్‌లైన్ పరీక్ష పేపర్లను పరిశీలించారు.వాటికనుగుణంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు తగిన విధంగా కృషి చేయాలని తెలిపారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పి సంతోష్ ఉన్నారు.

## చదివిన పాఠశాలకు అండగా నిలవడం అభినందనీయం




**ప్రజాపక్షం/కొండపాక:** దేశ సేవ చేసి దేశ ఔన్నత్యాన్ని చాటిన ఆదర్శమూర్తుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కొండపాక గ్రామానికి చెందిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ప్రముఖ పారిశ్రామికవేత్త అనంతుల శ్యామ్ మోహన్ అన్నారు.కొండపాకలో తాను చదువుకున్న ఉన్నత పాఠశాలకు సుమారు 60 వేల విలువైన మైక్ సెట్‌ను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితానికి ఎంతో ముఖ్యమైనదని చక్కగా చదివి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, తిరుపతి, రవీందర్‌రెడ్డి, బాలకిషన్, వెంకటనారాయణ, శ్రీలత, శోభారాణి, కృష్ణవేణి, సాబీర్ హుస్సేన్, సిఆర్పి బాలకిషన్ పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** వ్యవసాయ ,ఉద్యానవన శాఖ అధికారులుసమన్వయంతో రైతులతో మమేకమై ఆయిల్ ఫామ్ విస్తరణలో మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ ,ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఉద్యానవన శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సునీత వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులతో మమేకమై జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన ఆయిల్ ఫామ్ విస్తరణ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా కొరత రాకుండా చర్యలుతీసుకోవాలన్నారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రే పనులు వేగవంతం చేయాలని పార్మర్ రిజిస్ట్రీ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా వ్యవసాయ శాఖ అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. సంగారెడ్డి జిల్లాకు ఈ సంవత్సరం 3750 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు , వ్యవసాయ అధికారులు సహకారంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు గాను ప్రతి ఏఈఓ కు 25 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. మండలాలు వారిగా గ్రోదేజ్ ఆగ్రోవేట్ వారి ఆద్వర్యంలో రైతుల అవగాహన సదస్సులు నిర్వహించి సకాలంలో ఆయిల్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ ,ఉద్యానవన శాఖల లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ఈ సమీక్షలో ఉద్యానవన శాఖ మండల వ్యవసాయ శాఖ అదికారులు పాల్గొన్నారు.




## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

**ప్రజాపక్షం/కొండపాక:** సిద్దిపేట జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో తాళం వేసిన ఇండ్లలో దొంగతానాలు చేసిన అంతర్‌జిల్లా దొంగల ముఠాను పోలీసు అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు.తోగుట సీఐ ఎస్ కే లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ పి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీలు చేయ్యగా అనుమానస్పదంగా కనిపించారు.ఖమ్మం జిల్లా కరాపల్లి మండలం చిమాలపాడు గ్రామానికి చెందిన అన్నరెడ్డి రమేష్, మహబుబాబ్ జిల్లా అమన్గల్ గ్రామానికి చెందిన కూజా నర్సయ్యలను పట్టుకొని విచారించగా తాము గత సంవత్సరం జనవరి నుండి జూలై వరకు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా పెట్టుకొని దొంగతనాలు చేసామని నేరం ఒప్పుకున్నారని వారి వద్ద నుండి ఒక లక్ష పది వేల రూపాయాలు నగదు.11/2 తులాల బంగారం, వెండి, నగలు, పోలీసులు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

## మానవ మనుగడకు చెట్లే ఆధారం

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** మానవ మనుగడకు చెట్లే ఆధారమని, భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షంచాలని తెలంగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ జగ్గు మల్లారెడ్డి, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సునయన అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పందిరి సాగుతో అధిక లాభాలు

## జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/కొండపాకః** సేంద్రీయ ఎరువుల పందిరి సాగుతో రైతులకు అధిక దిగుబడులతోపాటు ఆరోగ్యం లభిస్తుందని కొండ లక్ష్మ ణ్ బాపుజీ హార్టికల్చర్ యూని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డి రాజిరెడ్డి పేర్కొ న్నాడు.బందారం శివారులో అమ్మన రాజిరెడ్డికి చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం సందర్శించి పందిరి సాగు పంటలను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలించారు.ఈ సంద ర్భంగా 30 ఎకరాలలో సాగువుతున్న పందిరి సాగు పంటలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిం చారు.సేంద్రియ పందిరి సాగుతో పండించిన పంట లను మార్కెటింగ్ ఎలా ఉంటుందని రైతు రాజిరెడ్డిని అడిగి పంటల సాగుతో సంవత్సరానికి ఎకరాలకు ఎంత ఆదాయం పొందుతారన్న విషయాన్ని తెలుసుకు న్నారు.సేంద్రియ సాగుకు సన్న చిన్న కారు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం పెంచితే సాగు విస్తీర్ణం పెరుగు తుందని రైతు రాజిరెడ్డి అభిప్రాయాన్ని అధికారులకు తెలిపారు.పశువుల పేడతో తయారయ్యే ఎరువుల ప్లాంటును పరిశీలించారు.రైతులు లాభసాటి పంట లపై దృషి సారించాలని సూచించారు.కూలీల కొరత ఉండడంతో యాంత్రీకరణతో చేస్తున్న సాగు తీరును అభినందించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి సువర్ణ, మండల అధికారి కౌసల్య, యూనివ ర్సిటీ శాస్త్రవేత్తలు భగవాణ్, సురేష్ కుమార్, షీనా, లక్ష్మీ నారాయణ, దుర్గయ్య, కరుణాకర్‌రెడ్డి, తిరుపతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# గౌరవెల్లి ప్రాజెక్టు భూబాధితులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం నుండి గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారార్దం అవగాహన సదస్సును శుక్ర వారం వేలేరు మండలకేంద్రంలోని రైతువేది కలో తహశీల్దార్ కోమీ ఆద్వర్యంలో నిర్వహిం చారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా ఆర్ డిఒ రమేష్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ గౌర వెల్లి కెనాల్ ప్రాజెక్టు కింద దాదాపుగా 19.5ఎ కరాల భూములు కోల్పోతున్న కోల్పోతున్న రైతుల భూములను సర్వే చేయడం జరిగిందని ఇలాంటి వారికి అవార్డు ప్రకటించడం జరి గింది కనుక ఇంకా ఎవరైనా తమభూములను కోల్పోతున్నట్లుగా భావిస్తే సంబందిత రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదిం చాలని కోరారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ రమేష్,తహశీల్దార్ కోమి,నీటిపారుదలశాఖ డిఇ చైతన్య,ఆర్ఐ సురేందర్,సర్వేయర్ కవిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండల పరిధి లోని మలేరియా ప్రభావిత గ్రామాలైన అరుణా చలపురం, మురుమూరు తదితర గ్రామాల్లో వైద్య అధికారి మహేందర్‌ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అక్కడి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా,రెండు పాజిటివ్ కేసులు రావడంతో వారికి అవగాహన కల్పించి, మందులు అందించడంతో పాటు మనోధైర్యాన్ని కల్పించారు. కొప్పుసూరు, గణ పురం గ్రామాల్లో వైరల్ ఫీవర్ ఉన్నందున దోమల మందు పిచికారి చేయడం జరిగింది. అదేవిధంగా జంగాలపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి రోగులను విజిట్ చేసి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, మురుమూరు పంచాయతీ కార్యదర్శి కార్తీక్,హెల్త్ అసిస్టెంట్, శేఖర్, చిన్న వెంకటేష్, ఏఎన్ఎం సత్యనాగవేణి, ఆశా వర్కర్లు, పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదల దేశ అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిది

## అదనపు కలెక్టర్ విజయలక్ష్మి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జ నాభా పెరుగుదల అనేది దేశ అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదనిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని, దేశ సమతుల్య అభివృద్ధి కోసం జనాభా నియంత్రణ అత్యంత కీలకమని అన్నారు. జనాభా పెరు గుదల వల్ల జరిగే దుష్ప్రభావాలు గురించి ప్రజల్లో అవ గాహన పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవ త్సరం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తు అనేక సమావేశాలు, ర్యాలీలు,ప్రజలతో ,విద్యార్థులతో నిర్వ హిస్తుందని ఈ సంవత్సరం థీమ్ శరీరం మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరియైన సమయం అనే నినాదం తో దేశంలో జరుగుతున్న శిశు మర ణాలు, స్త్రీ అక్షరాస్యత లోపాలు గురించి, స్త్రీ లలో వచ్చే జబ్బుల గురించి వివరిస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్ర మాలు ఈనెల 18 వరకు నిర్వహించడం జరుగుతుంది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ శ్రీదేవి, పిఓలు డాక్టర్ సందీప్, ఎంఓ డాక్టర్ రోహిణి, డిఈఎంఓ శ్రీదేవి, సొరిల్లమ్మ, సిహెచ్ఓలు, సూపర్వై జర్లు లు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

# బిసిల రిజర్వేషన్‌పై కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ 42 శాతం ఏర్పా టుకు ఆమోదం తెలిపిన సంద ర్భంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరం గల్ పశ్చిమ నియోజకవర్గం శాస నసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆద్వర్యంలో పార్లమెంట్ ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రప టాలకు పాలాభిషేకం చేసి బీసీల పక్షాన, హనుమ కొండ జిల్లా పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలి పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడం వలన రాజకీయంగా బీసీ నాయకులు కూడా ఎదుగుతారని రాహుల్ గాంధీ సంకల్పాన్ని నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆనంద నియమని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, తాడిశెట్టి విద్యాసా గర్, రాంప్రసాద్, నెక్కొండ, కిషన్, చీకటి ఆనంద్,నాగ రాజు,నలబోల సతీష్ డివిజన్ ప్రెసిడెంట్లు సతీష్ యాదవ్, పూర్ణ కుమార్ మనోహర్ శ్రీధర్ రాజు రవి, నశింజా,మేరీ,సుకన్య సుగుణ,కరుణ,బొంత సుజాత ఇందిర, రజిత, మున్ని, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి

## డిపిఒలక్ష్మీ కాంత్

**ప్రజాపక్షం / వేలేరు :** వర్షాకాలం సంధర్భంగా వేలేరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హనుమ కొండ డిపిఒ లక్ష్మీ కాంత్ అన్నారు శుక్రవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల,కమ్మరిపేట,బండతండ, చింతల్‌తండ,గ్రామాలలో డ్రైడే ఫ్రైడే పారిశుద్య కార్యక్ర మాలలో పర్యవేక్షించారు ఈసంధర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాలలో పారిశుద్యకార్యక్రమాలు ఒహెచ్ఎ స్ఆర్ ట్యాంక్స్,క్లీనాంగ్,నూతన గ్రామపంచాయితీ బిల్డింగ్ నిర్మాణ దశలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని కోరారు,కార్యక్రమంలో ఎంపిఒ భాస్కర్,వివిధగ్రామాల పంచాయితీ కార్యద ర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారికి ఆషాడం చీరె సారెల సమర్పణ

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఆషాడమాసం సందర్భంగా శ్రీ సీ తారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గా దేవికి ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి మహి ళలు భక్తులు చీరెలు, సారెలు, గాజులు, పూలు, ఒడి బియ్యం సమ ర్పించారు. ముందుగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అక్కడి నుండి డిజే పాటలతో రామాలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించిన అనంతరం కుంకుమ పూజలు నిర్వహిం చారు. దీనితో ఆలయంలో అమ్మవారి నామస్మరణతో మార్మో గింది. అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ అర్చకులు యల్లా ప్రగడ నాగేశ్వరరావు శర్మ, చైర్మన్ అలువాల శ్రీనివాస్, ఇర్సవడ్ల విశాల్, సంతోష్, ఇర్సవడ్ల సంతోష్, చిత్తుబొత్తుల సదా నందం, శివ, శశి, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారులు న్యాయవాద వృత్తిలోకి రావాలి

## హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి సత్యనారాయణ

**ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :** రాజ్యాంగంలో పొందుపరచిన సామాజికన్యాయం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తృత్వాలను కాపాడుకోవాలంటే సామాజిక ఉద్యమకారులు న్యాయవాద వృత్తిలోకి రావాలని హనుమకొండ బార్ అసోసియే షన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. కొత్తగా న్యాయ వాద వృత్తిలోకి వచ్చిన ఐరబోయిన బిక్షపతి, అడ్లూరి పద్మ లకు శుక్రవారం హనుమకొండ కోర్టు బార్ హాలులో నెక్ బ్యాండ్ కట్టి న్యాయవాద వృత్తిలోకి స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అమలు ద్వారానే సామాజిక న్యాయం జరిగి సమసమాజం ఏర్పడుతుందని, సామాజిక ఉద్య మాల్లో ఉన్నవారు న్యాయవాద వృత్తిలోకి వస్తె సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరం గల్ బార్ అసోసియేషన్ మహిళా సంయుక్త కార్యదర్శులు నాగేంద్ర, శశిరేఖ, న్యాయవాదులు ఆశీర్వాదం, బండి మొగిలి, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్, ఉమ గౌడ్, జన్ను పద్మ, డాక్టర్ జిలకర శ్రీని వాస్, బి ఎస్ పాణి, దండు మోహన్, ఎగ్గడి సుందర్ రామ్, గుడి పాటి లక్ష్మీ , ఆరేపల్లి త్రివేణి, బండ రేష్మ, సుకన్య, మమత తదిత రులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపండి

## కలెక్టర్‌కు కుమార్‌పల్లి వాసుల వినతి పత్రం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కేంద్రం 8వ డివిజన్ టైలర్స్ స్ట్రీట్ రెండవ వీధి, సుధానగర్, పోచమ్మ గుడి పక్కన ప్రజా ఆరోగ్యానికి హానికరమైన సెల్ టవర్ నిర్మాణాన్ని నిలి పివేయాలని శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబ రీష్ కు ఆ వీధి ప్రజలు వినతి పత్రం ఇచ్చారు. హనుమాండ్ల కుమా రస్వామికి చెందిన 3534 నంబర్ గల ఇంటిపై రిలయన్స్ సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని గత 15 రోజుల నుండి కాలనీ వాసులు చేస్తున్న ఆందోళనను ఎవరూ ఖాతరు చేయడం లేదని, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు విన్నవించినా టవర్ నిర్మాణ పనులను నిలిపివేయకపోవడంతో కాలనీ వాసులు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చి పనులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. సెల్ టవర్ నిర్మాణించే గృహం రెండు అంతస్తులకు అను మతి తీసుకొని అనుమతి లేకుండా నాలుగు అంతస్తుల ఇంటిని నిర్మాణం చేయడమే కాకుండా అట్టి ఇంటిపై రిలయన్స్ సెల్ టవర్ నిర్మాణం చేయడానికి అద్దెకు ఇచ్చారని తెలిపారు. సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయకుంటే ఇట్టి విషయమై ఆందోళన ఉధృతం చేయడమే కాకుండా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, ఎం.పి కడియం కావ్యకు కూడా నివేదిస్తామని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సాయం మహేష్ కుమార్, పెండ్లి సునంద్, సునీల్ రాజ్, అనురాధ, రాజు తదితరులు ఉన్నారు.